Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
5-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 111

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

ఆదిలాబాద్‌లోని సీసీసీని అమ్మేందుకు సిద్ధపడటం దుర్మార్గం

నమ్మి ఓట్టేసినందుకు ఇదేనా మీరిచ్చే బహుమతి

కార్మికుల ఆవేదన, ఆర్థనాదాలు విపిపించడం లేదా : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీజేపీని నమ్ముకుంటే చివరకు నడీరోడ్డుపై అమ్మేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని

## సీఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి

### 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు

ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించండి

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి

మహిళా సమాఖ్యలకు బస్సులు

అద్దెకు ఆర్టీసీకి.. బస్సుపై నెలకు రూ.77,220 రాబడి



న్యూఢిల్లీ: పౌర సరఫరాల శాఖకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ.1,891 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

2లో

## ఓటేయలేని పట్టభద్రులు, టీచర్లు



ఈ దఫా ఎన్నికల్లో భారీగా చెల్లకుండా పోయిన ఎమ్మెల్సీ ఓట్లు

గ్రాడ్యుయేట్ పరిధిలో 28 వేలు, టీచర్లవి 1,396 ఓట్లు ఇన్‌వ్యాలిడ్

చెల్లని ఓట్లు ఎవరి కొంపముంచుతాయో నని గ్రాడ్యుయేట్ అభ్యర్థుల ఆందోళన

కరీంనగర్: పేరుకు వారు పీజీలు, పీహెచ్‌డీలు చేసిన పట్టభద్రులు... పది మందికి పాఠాలు చెప్పి భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు. అయితే వారిలో కొందరు ఎమ్మెల్సీ ఓటు కూడా సరిగ్గా వేయలేకపోయారు. కరీంనగర్-మెదక్%-ఆదిలాబాద్-నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 3.55 లక్షల ఓట్లకుగాను 2,52,100 ఓట్లు పోలయ్యారు. అందులో సుమారు 28,000 ఓట్లను చెల్లనివిగా పరిగణించారు. ఇందుకోసం ఒకటికి రెండుసార్లు వెరిఫికేషన్ కూడా చేశారు. కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-%నిజామాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీలో 897 ఓట్లు, వరంగల్-ఖమ్మం-నల్లగొంట టీచర్స్ ఎమ్మెల్సీ పరిధిలో 499 ఓట్లు చెల్లలేదు. చెల్లని ఓట్ల సంఖ్య భారీగా ఉండటంలో అవి ఎవరి కొంపముంచుతాయోనన్న ఆందోళన గ్రాడ్యుయేట్ అభ్యర్థుల్లో కనిపిస్తోంది. వాస్తవానికి ఈసారి ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో అధికారులు మంచి ప్రచారమే కల్పించారు. దీనికితోడు అభ్యర్థులు

- మిగతా 2వ పేజీలో




## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

### పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ
### వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని

జామ్‌నగర్,మార్చి4(ఆర్ఎన్ఎ): పులిపిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు.

- మిగతా 2వ పేజీలో





## డీ లిమిటేషన్‌తో ఎంపి సీట్లు తగ్గవు

త్వరలో రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు

మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డీలిమిటేషన్ ద్వారా దక్షిణాదిలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని ప్రధాని మోదీ చెప్పారని భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు.

2లో

## అన్ని రంగాలను పట్టాలకెక్కించేలా కేటాయింపులు




అప్పులతో దివాళా తీయించిన గత ప్రభుత్వం

వైకాపా తీరుతో సమాజానికి చేటు

బడ్జెట్‌పై చర్చలో పాల్గొకుండా విమర్శలా

అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల వ్యాఖ్యలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సంతృప్తి కలిగేలా, అన్ని రంగాలను ముందుకు తీసుకుని వెళ్లేలా సమతూకంతో కేటాయింపులు చేపట్టామని,ఎంత క్లిష్ట పరిస్థితుల్లో బడ్జెట్ వచ్చిందనేది అందరూ గుర్తించారని, కానీ, అసెంబ్లీకి రాని శాసనసభ్యులు మాత్రం బయట ఉండి విమర్శలు చేస్తున్నారని



## రాజ్యసభకు నాగబాబు!

ఆమోదించిన సీఎం చంద్రబాబు


సాయిరెడ్డి వైదొలగిన స్థానంలో ఎంపిక?

అక్కడ బీజేపీ పోటీచేస్తుందని ప్రచారం

ఒకవేళ నాగబాబుకే ఇస్తే బీజేపీకి ఎమ్మెల్సీ!

అటు టీడీపీలో భారీగా ఆశావహులు

## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని



వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

## డీ లిమిటేషన్‌తో ఎంపి సీట్లు తగ్గవు

జనగణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీ లక్ష్మణ్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 సీట్లు తెలంగాణలో పెంచాలని పెట్టారు. దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చలేదు. 11 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాం.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తాం. డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనుకకు వెళ్తుంది. భారాస చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా? బీసీల్లో 10శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కులగణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు. భాజపా బలం పెరుగుతుందని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుంది. ఆయనే మిగతా నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాం. సీఎం మార్పు అనేది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం. జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది.. ఇప్పటికే రెండు మూడు సమావేశాలు జరిగాయి. కుల గణన చేపట్టి రేవంత్ రెడ్డి ఏ ఒక్కరిని సంతృప్తి పరచలేదని లక్ష్మణ్ అన్నారు.

## ఓటేయలేని పట్టభద్రులు, టీచర్లు

సైతం ఓటు నమోదులో కీలకంగా వ్యవహరించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ గ్రాడ్యుయేట్ పరిధిలో 1.95 లక్షల ఓట్లకు 1.15 లక్షల ఓట్లు పోల్ అయ్యాయి. ఈసారి అదే సెగ్మెంట్‌లో 3.55 లక్షల ఓట్లు నమోదు కాగా, 2.52 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఇందులో చెల్లకుండా పోయిన గ్రాడ్యుయేట్ 28 వేలు ఉండటంతో, ఓటు వేసే విషయంలో ముందస్తుగా ఎలాంటి అవగాహన కల్పించకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్న విమర్శలున్నాయి. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మొత్తంలో టీచర్ ఓటర్లకు డబ్బులు పంచేవారని వార్తలొచ్చాయి. కొందరు అభ్యర్థులు ఓటును బట్టి.. రూ.5,000, రూ.8,000, రూ.10,000 వరకూ పంచారన్న విమర్శలు ఉన్నాయి. ఇక పట్టభద్రుల విషయానికి వస్తే కొందరు అభ్యర్థులు ఓటుకు రూ.1,000, మరికొందరు రూ.1,500 చొప్పున పంచినట్టు ప్రచారం జరిగింది. అభ్యర్థులు చదువుకున్న వారని, తమ వైపునకు తిప్పుకునేందుకు డబ్బులు ఇస్తే.. తీరా వేలాది ఓట్లు చెల్లకుండా చేసి తమ డబ్బును నీళ్లలో పోశారని లోలోపల బాధపడుతున్నారు. చెల్లకుండాపోయిన ఓట్లు ఎవరి ఓటమికి దారితీస్తాయోనని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది ఓటు వేశాక.. ప్రాధాన్య అంకెకు ముందు సున్నా పెట్టడం, లేదా అంకెకు సున్నా చుట్టడం, ఫొటోలు చించడం, తొలి ప్రాధాన్యం ఒకరి కంటే ఎక్కువ మందికి ఇవ్వడం, ఫొటోలకు ముందు టిక్ పెట్టడం, సంతకం చేయడం, ముద్రలు వేయడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు రాయడం, వ్యక్తిగత సమస్యలు రాయడం తదితర పొరపాట్ల వల్ల ఓట్లు చెల్లకుండా పోయాయి. మరోవైపు భారీగా ఓట్లు చెల్లకుండా పోవడంపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఆగడం లేదు. వీరి కంటే చదువురాని నిరక్షరాస్యులు నయమంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు.

## రాజ్యసభకు నాగబాబు!

అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సోదరుడు కె.నాగబాబుకు రాజ్యసభ సీటు ఇవ్వనున్నారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ప్రకటించారు. దీంతో ఆయనకు తొలుత ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇస్తారని నిన్నటివరకు అంతా భావించారు. అనూహ్యంగా ఇప్పుడు ఎమ్మెల్సీ కాకుండా రాజ్యసభ సీటు ఇవ్వాలన్న ప్రతిపాదన జనసేన నుంచే రావడంతో టీడీపీ అధినేతఆమోదం తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. వాటిలో ఒక స్థానం నాగబాబుకు ఖాయమని తొలుత అనుకున్నారు. కానీ ఆయన రాజ్యసభ వైపు మొగ్గు చూపడంతో ఆ ఎమ్మెల్సీ స్థానాన్ని ఎవరితో భర్తీ చేస్తారన్నది ఆసక్తిగా మారింది. కాగా.. వైసీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా చేయగా ఖాళీ అయిన స్థానానికి జరిగే ఉప ఎన్నికలో నాగబాబును నిలపాలని పవన్ కల్యాణ్, చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఆ స్థానంలో బీజేపీ తన అభ్యర్థిని నిలుపుతుందన్న ప్రచారం ఉంది. ఒకవేళ ఆ సీటును నాగబాబుకు ఇచ్చేపక్షంలో.. ఆయనకు కేటాయిద్దామనుకున్న ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ అడిగే అవకాశాలు ఉన్నాయి.

**టీడీపీలో పోటాపోటీ**

ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్న టీడీపీలోని ఆశావహులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను కలిసి వెళ్తున్నారు. మంగళవారం లోకేశ్‌ను కలిసినవారిలో మాజీ ఎమ్మెల్సీలు బుద్ధా వెంకన్న, బీద రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీ ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, ప్రస్తుతం రిటైరవుతున్న ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, దువ్వారపు రామారావు, పర్చూరి అశోక్‌బాబు ఉన్నారు. వీరితోపాటు మాజీ మంత్రి దేవినేని ఉమ, మాజీ రాజ్యసభ సభ్యుడు కేఎం సైఫుల్లా తనయుడు జియావుల్లా కూడా ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. మైనారిటీలకు అవకాశం ఇస్తే తన పేరు పరిశీలించాలని ఆయన కోరుతున్నారు. ఇదే కోటాలో విశాఖకు చెందిన మహమ్మద్ నజీర్ కూడా ఆశిస్తున్నారు. బుద్ధా వెంకన్న ఇప్పటికే విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితోపాటు వెళ్లి చంద్రబాబును కలిశారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బలంగా గళం వినిపించానని, తనపై 37 కేసులు పెట్టారని అధినేత దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు ఇంటిపై జోగి రమేశ్ దాడికి వచ్చినప్పుడు గట్టిగా ప్రతిఘటించడం... స్థానిక ఎన్నికల సందర్భంగా పల్నాడులో తనపై జరిగిన దాడి... ఇతర సందర్భాల్లో పార్టీ తరఫున చేసిన పోరాటాల గురించి గుర్తుచేశారు. బీసీ (గవర) కోటాలో తనకు ఎమ్మెల్సీ ఇస్తే ఉమ్మడి కృష్ణాతోపాటు విశాఖ జిల్లాలోని నియోజకవర్గాలపైనా ప్రభావం ఉంటుందని తెలియజేశారు. తమకు మరోసారి అవకాశం ఇవ్వాలని అశోక్‌బాబు, బీటీ నాయుడు, దువ్వారపు కోరుతున్నారు. బీసీ కోటాలోనే బీద రవిచంద్ర కూడా ఆశిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్న జంగా కృష్ణమూర్తి ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరిన సంగతి విదితమే. ఆ సమయంలోనే ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో ఆయనా రేసులో ఉన్నారు. జనసేనాని కోసం తన సీటు త్యాగం చేసిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వడం దాదాపు ఖాయమని చెబుతున్నారు.

# బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)



తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సిమెంటుకు డిమాండ్ భారీగా ఉంది. ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమను ప్రారంభించడానికి అన్ని వనరులు ఉన్నాయి. సీసీఐని ప్రారంభిస్తే 2,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సీసీఐని ప్రారంభించాలని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. పరిశ్రమ పునఃప్రారంభానికి రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ-వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అన్ని రంగాలను పట్టాలకెక్కించేలా కేటాయింపులు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా నేతల తీరుపై మండిపడ్డారు. కొందరు సభకు రాకుండా ఉన్నవి లేనివి కల్పించి ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చేసిన పాపాలు వెంటాడటం వల్లే వారు అసెంబ్లీకి రాలేకపోతున్నారన్నారు. గత లోపాలు ఎత్తి చూపుతారనే శాసనసభకు ముఖం చాటేస్తున్నారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారు. విలువలు వదిలేసి ప్రతిపక్షాల గొంతు నొక్కడంపైనే దృష్టిపెట్టారు. పేదోడి బువ్వ లాక్కున్నందునే వారు 11 స్థానాలకు పరిమితమయ్యారు. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని చెబుతున్నారు.. కానీ, గతంలోనే ప్రాజెక్టు పూర్తయింది.. జాతికి అంకితం చేసినట్లు ప్రచారం చేశారు. పూర్తయిన ప్రాజెక్టుకు ఏం కేటాయింపులు చేయాలి? ఇదేం ద్వంద్వ వైఖరని మంత్రి ప్రశ్నించారు. వైసీపీపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో సంచలన కామెంట్లు చేశారు. అలాగే రాష్ట్ర పరిస్థితిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతే కాకుండా నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాలను చెప్పారు. బాలయ్య డైలాగ్స్ చెబుతూ ఇరు ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను సభ ముందు ఉంచారు. వైసీపీ సమాజానికి హానికరం అంటూ కామెంట్స్ చేశారు. సిగరెట్ పెట్టెల మీద స్టాట్యూరీ వార్నింగ్ ఇచ్చినట్టుగా.. వైసీపీ సమాజానికి హానీకరం అంటూ పదే పదే చెప్పాల్సిన బాధ్యత తమసపై ఉందన్నారు. సభకు రాకుండా డ్రాప్ అవుట్ ఎమ్మెల్యేలు బయట కూర్చొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం గురించి పదే పదే ప్రస్తావించడం దేనికని ప్రశ్నిస్తున్నారన్నారు. వైసీపీ హానికరం అనే విషయాన్ని ఇప్పటికే ప్రజలు గుర్తించారని.. అందుకే ఆ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారని తెలిపారు. ప్రజలు కూటమికి అనుకూలంగా అద్భుతమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. మీరు అనుమతిస్తే నా సమయం తగ్గించుకొని వైసీపీ వారు ఏం మాట్లాడుతారో మాట్లాడమనండి. జీత భత్యాలు, అప్పులు, వడ్డీలకు వచ్చే ఆదాయం సరిపోతుంది అది కూడా 1శాతం లోటు ఉంది ... దీనిలో కమిటెడ్ ఎక్సపెండీచర్ చూపలేదు. అప్పు చేయడం తప్పుకాదు... చేసిన అప్పు క్యాపిటల్ ఇన్వెస్టుమెంట్‌లో చేయాలి... ప్రోడక్టవిటీ పెంచాలి. చంద్రబాబు ఉన్నప్పుడు వ్యవసాయ రంగం 16 శాతం.... సేవల రంగం 12 శాతం ఉండగా.. . జగన్ వచ్చాక వ్యవసాయం, సేవల రంగం 3 శాతానికి పడిపోయింది. ఈ మూడు శాతం ఉంటే 76 వేల కోట్లు అదనంగా వచ్చేది. అధికారులను అందరికి ఇదే డైరెక్షన్‌లో ముందుకు వెళ్లే లా చూడాలిని కోరుతున్నా. అప్పుపుట్టే సామర్థ్యం పెరిగితే ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టే శక్తి పెరుగుతుంది. 2014-19 మధ్య ఇరిగేషన్‌లో 40వేల కోట్లు ఖర్చు పెట్టారు. విడిపోతే పడిపోతాం అని అనుకున్నాం అయితే చంద్రబాబు నిలబెట్టాడు పరుగుపెట్టించారు. గత అయిదేళ్లలో వైసీపీ ఏం చేసింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర నుంచి నీటి కోసం విజ్ఞప్తులు వచ్చేవి. అయితే ఇప్పుడు కృష్ణ, గుంటూరు, ఉభయగోదావరి జిల్లల నుంచి వస్తున్నాయని మంత్రి కేశవ్ తెలిపారు.

# సీఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రితోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలిశారు. ప్రహ్లాద్ జోషి నివాసంలో ఉదయం, సాయంత్రం రెండుసార్లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2014-15 వానాకాలం సీజన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు రూ.1,468.94 కోట్లు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కోరారు. 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫఎసఏ) కింద పంపిణీ చేసిన బియ్యానికి రూ.79.09 కోట్ల బకాయిలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) గడువును ప్రతినెలా కాకుండా కనీసం నాలుగు నెలలకు పొడిగించాలని కోరారు. అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని అన్నారు.

**4 వేల మెగావాట్ల అనుమతిని పునరుద్ధరించండి**

రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించాలని ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం.. తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖకు సంబంధించి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ప్రహ్లాద్ జోషితో చర్చించినట్లు తెలిపారు. సుమారు రూ.2 వేల కోట్లు కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సి ఉందని అన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్లలో చెల్లని ఓట్లు

### ఎలా ఓటు వేయాలో తెలియని అక్షరస్యులు

### మండిపడుతున్న నెటిజన్లు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్లు నమోదు కావడం కలకలం రేపుతోంది. అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని ఓటేస్తున్నారు. అయితే నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. తాజా గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలే దీనికి అతిపెద్ద ఉదాహరణ. ఉభయ రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో పలు చోట్ల గందరగోళం నెలకొంది. ముఖ్యంగా కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపులో వేలకు వేలు చెల్లని ఓట్లు నమోదయ్యాయని తెలుస్తోంది. మొత్తం 2 లక్షల 50 వేల ఓట్లు పోలైతే.. అందులో దాదాపుగా 40 వేల ఓట్ల పైచిలుకు చెల్లనివిగా తేలాయని సమాచారం. దీంతో అంతా షాక్ అవుతున్నారు. పట్టభద్రులై ఉండి ఓట్లు సరిగ్గా వేయకపోవడం ఏంటని బిత్తరపోతున్నారు. ఇన్ని చదువులు చదువుకొని కనీసం ఓటు కూడా కరెక్ట్‌గా వేయడం లేదు.. ఇన్ని వేల ఓట్లు చెల్లకపోవడం ఏంటని విస్మయానికి లోనవుతున్నారు. చెల్లని ఓట్లు భారీగా కావడంతో అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. అధికారుల అలసత్వమే దీనికి కారణమని.. ఓటు అవేర్నెస్ సరిగ్గా చేయకపోవడం వల్లే ఓటర్లు వేసిన ఓట్లు చెల్లకుండా పోయాయని అంటున్నారు. ఈ విషయంపై ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరా తీశారు. చెల్లని ఓట్ల గురించి తెలుసుకొని ఆయన షాక్ అయ్యారు. చదువుకున్న వారికి ఓటు ఎలా వేయాలో కూడా తెలియకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. తగినంత పరిజ్ఞానం లేకపోవడం వల్లే నమోదయ్యాయని తెలుస్తోంది.

# అంబులెన్స్‌ను తనిఖీ చేసిన పోలీసులు

## కుక్కలను తీసుకెళ్తూ సైరన్ మోగిస్తూ స్పీడ్ డ్రైవర్

### వాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అంబులెన్స్ సైరన్ వినిపిస్తే.. ఎవరైనా సరే సైడ్ ఇస్తారు. ఎందుకంటే అందులోని బాధితుడు.. త్వరగా ఆస్పత్రికి వెళ్తే.. ప్రాణం నిలబడుతుందేమో ఆశ. అయితే అంబులెన్స్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు కొందరు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడే అంబులెన్స్‌లను కొందరు తప్పుగా ఉపయోగిస్తున్నారు. వాటిని నడిపిస్తున్న డ్రైవర్లు, నిర్వాహకులు అంబులెన్స్‌ల ముసుగులో దందాలు చేస్తున్నారు. లోపల ఎవరు రోగులు లేకున్నా.. సైరన్ వేసుకుని ట్రాఫిక్ నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారు. దీంతో అంబులెన్స్‌లపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. దీంతో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. సైరన్ వేసుకొని కుక్కల్ని తీసుకెళ్తున్న అంబులెన్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. హిమాయత్ నగర్ నుంచి మదినగూడ వైపు వెళ్తుండగా పంజాగుట్ట దగ్గర ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. పంజాగుట్ట ఏసీపీ హరిప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. అంబులెన్స్ పేరుతో.. లోపల ఎలాంటి రోగులు లేకున్నా.. సైరన్ వేసుకుని ఎంచక్కా వెళ్లిపోతున్నట్లు పోలీసులు గుర్తించారు. అంబులెన్స్ వాహనాలకు ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించటంతో.. దాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. గతంలో మిర్చి బజ్జి తినేందుకు అంబులెన్స్ డ్రైవర్ సైరన్ వేసుకొని వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు కుక్కలను తీసుకె ళ్తున్న అంబులెన్స్‌ను పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు.

# స్పీకర్‌కు హరీశ్‌రావు లేఖ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటి వరకు ఎందుకు సమాధానాలు ఇవ్వలేదని స్పీకర్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(10) ప్రకారం.. రాతపూర్వ సమాధానాలు టేబుల్‌పై ఉంచాలని గుర్తు చేశారు. గత అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానం రాలేదని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్ర నియోజకవర్గ ప్రయోజనాల కోసం సభలో ప్రశ్నలు అడగడం, సకాలంలో సమాధానాలు పొందడం సభ్యుల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానం ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని స్పీకర్‌ను హరీశ్‌రావు కోరారు.

# వరకట్నం వేధింపులకు నవవధువు బలి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాయదుర్గంలో అదనపు కట్నం వేధింపులకు బలైపోయింది నవవధువు. భర్త, అత్తింటి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది దేవిక. ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవంతంగా ప్రాణం తీసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కానీ, పెళ్లయిన 2నెలలకే వేధించడం మొదలుపెట్టాడు. మొదట.. నువ్వంటే చాలన్నవాడే.. ఆ తర్వాత కట్నం కావాలంటూ టార్చర్ స్టార్ట్ చేశాడు. దాంతో, కూతురి కోసం.. అల్లుడు అడిగినంత కట్నం ఇచ్చింది తల్లి. ఐదు లక్షల రూపాయల నగదు, 15 తులాల బంగారం ముట్టజెప్పింది. అయినా, అతని.. కట్నదాహం తీరలేదు. ఇంకా ఇంకా డబ్బు తీసుకురావాలని వేధించాడు. వికారాబాద్ జిల్లా తోర్ మామిడికి చెందిన దేవిక ఎంబీఏ పూర్తిచేసింది. హైదరాబాద్‌లోనే ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. 7 నెలల క్రితం పరిచయమైన మంచిర్యాలకు చెందిన సతీష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది దేవిక. ఇరు కుటుంబాల అంగీకారంతో గోవాలో గ్రాండ్‌గా మ్యారేజ్ చేసుకున్నారు.. ఆ తర్వాత హైదరాబాద్‌లో అంతే గ్రాండ్‌గా రిసెప్షన్‌ని కూడా సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ తర్వాత రాయదుర్గం పరిధిలో ఓ ఫ్లాట్ తీసుకుని నివాసముంటున్నారు. అయితే, పెళ్లయిన రెండు నెలలకే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయ్.. గొడవలు మొదలయ్యాయ్. ఈ గొడవలకు అదనపు కట్నమే కారణమంటోంది దేవిక తల్లి రామలక్ష్మి ఆరోపించింది. దేవిక మృతిపై అనుమానాలు ఉన్నాయంటున్నారు కుటుంబ సభ్యులు. అదనపు కట్నం కోసం తన కూతురిని భర్త శరత్ వేధించే వాడని చెబుతోంది. దేవికను కొట్టి చంపేసి.. ఫ్యాన్‌కు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయండి

### ఇంటర్ విద్యార్థులకు కవిత ఆల్‌దిబెస్ట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలని ఎమ్మెల్సీ కవిత విద్యార్థులకు సూచించారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ నేపథ్యంలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కవిత కోరుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులకు కవిత ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# కొనసాగుతున్న యాగగిరీశుడి బ్రహ్మోత్సవాలు

**యాద్రాద్రిభువనగిరి,(క్రైమ్ మిర్రర్):** వటపత్రశాయిగా, రాత్రి హంస వాహన సేవలో లక్ష్మీ నరసింహ స్వామి మహాద్భుత దర్శనభాగ్యం భక్తులకు కలిగింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు నాలుగు రోజులుగా ఏకకుండాత్మక, నావాహ్నిక, పాంచరాత్రాగమ శాస్త్ర రీతిలో జరుగుతున్నాయి. ప్రధా నాలయంలో మంగళవారం వేకువజామున ద్వారతోరణ పూజ, ధ్వజ కుంభారాధన, అగ్ని ఆరాధన, మూల మంత్ర, పంచసూక్త హవనం తదితర పూజలను ఆలయ ప్రధానార్చకులు, యాజ్ఞికులు, రుత్వికులు, పారాయణందారులు నిర్వహించారు. అనంతరం ఉదయం 8.00 గంటలకు స్వామివారిని వంటపత్ర శాయి అలంకారంలో ప్రత్యేక పల్లకిపై అధిష్టించారు. రుత్వికులు, వేదపండితులు స్వామివారి అలంకార సేవ ముందు దివ్య ప్రబంధ వేద పారాయణాలు, మూల మంత్ర జప పఠనాలు గావించారు. అనంతరం డోలు సన్నాయి, మేళాలతో స్వామివారిని ప్రధానాల మాఢ వీధుల్లో ఊరేగించారు. స్వామి వారిని తూర్పు మాఢవీధుల్లో ప్రత్యేక వేంచేపు మండ పంలో ఆస్థానం చేసి ప్రధానార్చకులు వటపత్రశాయి విశిష్టతను భక్తుల వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఈఓ భాస్కరరావు, డీఈఓ దొర్భల భాస్కర్ శర్మ, ప్రధానర్చకులు నల్లన్ తీఘల్ లక్ష్మీనరసింహ చార్యులు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయంపై అవగాహనలేని సీఎం

## పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదు..రైతు బీమా పథకానికి ఎగనామం

### గతంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వ్యవసాయంపై అసలు సీఎం రేవంత్‌రెడ్డికి కొంచెం కూడా అవగాహన లేదని, అందుకే పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతు బీమా.. రైతు చనిపోయిన ఏడు పని దినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేదన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతు బీమా, రైతుబంధు అని యూఎన్‌ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించిందని గుర్తుచేవారు. రైతు బీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత డిసెంబర్ 4, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతు బీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీకి ప్రీమియంగా చెల్లించిందని తెలిపారు. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పైచిలుకు కుటుంబాల పరిహారం పెండింగ్‌లో ఉన్నాయని నిరంజన్ రెడ్డి తెలిపారు. 15 నెలలలో 440కి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతు బీమా ప్రీమియం చెల్లించరు.. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నది? కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరెంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. అసైన్డ్ పోడు భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతు భరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది.. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతు భరోసా నిధులు పడలేదు. మూడెకరాల వరకు రైతు భరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే.. మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు. పది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతు బీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడంలేదు? ఇది రైతు అనుకూల ప్రభుత్వమా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు బీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది. రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారు. మరి నీటికి, కరెంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.




# రెండురోజులుగా ఢిల్లీలోనే సీఎం, మిగిలిన మంత్రులు

### రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధుల కేటాయింపులపై విజ్ఞప్తులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది. ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు.

# రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

### సీఎం సన్నిహితుడు వేంనరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ చేయటానికి ప్రయత్నాలు




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకోబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ ఎన్నిక వెనుక ఉన్న కథను చూస్తే, ఇది కేవలం ఒక ఎమ్మెల్సీ పదవి కోసం జరిగే పోటీ కాదనిపిస్తుంది. కొన్ని దశాబ్దాల క్రితం ప్రారంభమైన స్నేహం, అరెస్టులు, రివెంజ్ ల సమాహారంగా కనిపిస్తోంది. 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో 'ఓటుకు నోటు' కేసు సంచలనం సృష్టించింది. అప్పుడు రేవంత్ రెడ్డి తెలుగు దేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉండగా, వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడం జరిగిందనే ఆరోపణలతో కేసు నమోదైంది. ఆ ఘటనలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. వేం నరేందర్ రెడ్డి రాజకీయంగా వెనుకబడ్డారు. అయితే, రాజకీయ సమీకరణాలు మారిన తర్వాత రేవంత్ కాంగ్రెస్‌లో చేరగా, వేం నరేందర్ రెడ్డి కూడా అదే బాటలో నడిచారు. అప్పటి నుంచి వేం నరేందర్ రెడ్డి %-% రేవంత్ రెడ్డికి నీడలా ఉండి ఆయన్ని అనుసరించారు. ఆ తర్వాత మారిన పరిణామాలతో కాంగ్రెస్ లో చేరిన రేవంత్ వేంటే వేం కూడా చేరారు. అప్పటి నుండి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పుడు ముఖ్యమంత్రి ఈ కాలంలో మొత్తం రేవంత్ వేంటే నీడై నడిచారు వేం నరేందర్ రెడ్డి. కనీసం ఎమ్మెల్యే టిక్కెట్ కూడా అడగకుండా ఎన్నికలను దగ్గరుండి రేవంత్ యాక్షన్‌ను ప్లాన్ చేశారు. ఈలోపే ఎన్నికలు వచ్చాయి సీఎంగా రేవంత్ రెడ్డి భాధ్యతలు చేపట్టారు. ఇక రేవంత్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేం నరేందర్ రెడ్డి చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే వేం నరేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి సలహాదారుగా నియమించారు. అప్పటి నుండి పార్టీతోపాటు, ప్రభుత్వ కార్యకలాపాలు, సీఎం యాక్టివిటి అంత వేం నరేందర్ రెడ్డి అన్ని తానై చూసుకుంటున్నారు. ఇక ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో ఇప్పుడు అందరి చూపు వేం వైపు మళ్లింది. అయితే తాజాగా తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎసకు వెళ్లే అవకాశముండగా, నాలుగింట్లో కాంగ్రెస్ పార్టీ పాగా వేయనుంది. దీంతో ఇప్పుడు స్నేహం కోసం అనే మాట మళ్లీ వినిపిస్తుంది. 5 ఎమ్మెల్సీలలో నాలుగు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి రానున్నాయి. దీంతో ఇప్పుడు ఒక ఎమ్మెల్సీని వేం నరేందర్ రెడ్డికి ఇవ్వడం పక్కా అనే ప్రచారం జరుగుతుంది. వేం నరేందర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి పెద్దల సభకు పంపడం ఖాయంగా కనిపిస్తోంది.

# పార్టీ మారిని వారితో రాజీనామా చేయించండి

### మరోమారు డిమాండ్ చేసిన కెటిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ ప్రజాతీర్పు కోరాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి ఆయన ఎక్స్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. భారాస నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేయించి ప్రజాతీర్పు కోరాలని కేటీఆర్ అన్నారు. లేదంటే ఫిరాయింపుల గురించి, పార్టీ మారిన వెంటనే అనర్హులను చేసేలా రాజ్యాంగ సవరణ చేస్తామన్న ప్రచారాన్ని మానేయడం మంచిదని రాహుల్‌గాంధీకి సూచించారు.

## ఎడిటోరియల్



రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈ క్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్లకంప చెట్లను ఇటీవలే తొలగిచారు.టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. హైదరాబాద్, ముంబై నగరాల సరసన ఉండేలా చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా ఐదేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతో అభివృద్ధికి అవకాశం ఉన్నా.. సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకోలేదు. రాజధాని అంటే ఏ రాస్ట్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్‌కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అపప్రథను మూటగ్గటుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్ధిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. గత ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి రాజధానిని లేకండా చేయడమేనని వేరుగా చెప్పనక్కరర్లేదు. విశాఖకు రాజధానిని తరలించాలన్న ఆత్రుతతో విలాసవంతమైన భవంతులను నిర్మించుకున్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలోఎవరు ఉన్నా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎపి కూడా 6వేల కోటలను కేటయింది. ఇక టెండర్లను ఫైనల్ చేయనుంది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ రాజధాని అధికారికంగా అమరావతేనని కేంద్రం కూడా గుర్తించింది. ఈ క్రమంలో ఇంతకాలంగా గందరగోళం నడిచింది. మూడు రాజధానులు అంటూ చిచ్చు రేపారు. అమరావతి ముంపు ప్రాంతం కనుక, ఇక్కడ పెద్దగా కట్టడాలు ఏమీ లేవు కనుక, టిడిపి పార్టీ వారి భూములే ఉన్నాయి కనుక అంటూ.. దీరాలు తీస్తూ సమస్యను రాజేసారు. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం సరికాదు. జగన్ హయాంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు చేసిన ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. రాజధానిని నాలుగుచోట్ల చేయాలని మరికొందరు తెరపైకి వచ్చారు. మొత్తంగా గందరగోళానికే జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించవచ్చని 2015 మార్చిలో అమరావతి పర్యటనకు వచ్చిన సమయంలో అప్పటి ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. రాజధానిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని, టిడిపిలో ఉన్న పెద్దలకు లబ్ది కలిగించే విధంగా వ్యవహరించారని, దీనిపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి అయ్యాక ఆయన ప్రకటించిన విషయం విదితమే. అప్పటికే రాజధాని అమరావతిలో సుమారు 23 వేల కోట్ల రూపాయల విలువ చేసే పనులు వివిధ దశల్లో వున్నాయి. అమరావతి పరిధిలో టిడిపి నేతలు, ఆ పార్టీ అనుయాయులు కొందరు అప్పట్లో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా వైకాపా పార్టీవారు చేస్తూ వచ్చారు. కానీ ఏదీ నిరూపించలేక పోయారు. పరిపాలనా కేంద్రమైన రాజధాని విషయంలో అస్పష్టత మంచిది కాదని కాలం రుజువు చేసింది. దీంతో పెట్టుబడి పెట్టాలనుకున్న వారు వెనక్కి పోయారు. ప్రస్తుతం నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మూడేళ్లలో నగర నిర్మాణం చేస్తామని ప్రకటించింది. ఇది ఎపికి తలమానికం అయ్యేలా చూడాల్సి ఉంది.

# రాజధానిపై ఇక వడివడిగా అడుగులు

### అమరావతిపై తాత్సారంతో విపరీతంగా నష్టం

### జగన్ తీరుతో 30 ఏళ్లు వెనక్కి పోయిన ఎపి

# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు!



ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారులంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా

చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయట్పడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు

## అమరావతికథల సృష్టికర్త

### సత్యం శంకరమంచి జయంతి

అమరావతి కథల సృష్టికర్త ఆయిన సత్యం శంకరమంచి జయంతి జరుపుకుంటున్నాం. సత్యం శంకరమంచి పుట్టి ఇప్పటికి 88ఏళ్ళు పూర్తయ్యాయి. కానీ, 50ఏళ్లకే ఆయనకు నూరేళ్లు నిండాయి. నూరేళ్లే కాదు,ఎన్నేళ్ళైనా నిండుగా నిలిచివుండే అజరామరమైన అమరావతి కథలు అపురూప శిల్పాలు అని ఎందరెందరో మహామహులు పొగడ్తల పొన్నచెట్లు నాటారు. ఈ కథా సంపుటిని 1979లో రాష్ట్ర సాహిత్య అకాడెమి పురస్కారం వరించింది. శ్యామ్ బెనెగల్ వంటి దిగ్ దర్శకుడు ఈ కథలను దృశ్యమానం చేశారు. దానితో, తర్వాత తరాలకు ఈ సంపద చేరింది. అల్పాక్షరాల అనల్పార్థ రచన అన్నాడు పాల్కురికి సోమనాథుడు. ఆ సూత్రాన్ని అక్షరాలా పాటించినవాడు సత్యం శంకరమంచి. ఒక్క పేజీ నిడివిలోనే అద్భుతమైన కథాకథన శిల్పాన్ని సృజియించి, తెలుగు సాహిత్యజలధిని ఆశ్చర్యంలో ముంచివేసిన ఆధునిక రచయితను తలచుకుందాం. గుంటూరు జిల్లా అమరావతి చాపాడులో మార్చి 3వ తేదీ, 1937లో శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించాడు. 1987 వ సంవత్సరం మే 21వ తేదీ నాడు, యాభైఏళ్ళ నడి వయస్సులోనే అమరపురికి వెళ్ళిపోయాడు. అన్నింటిలోకి తలమానికం అమరావతి కథలు. ఇది 100 కథల సంపుటి. ఏ కథ కూడా ఒక్క పేజీకి మించదు. ఆ చిన్న స్థలంలోనే అద్భుతమైన భవనం నిర్మించిన ఘనత ఆయన సొత్తు. అమరావతి అతనికి బాగా తెలిసిన ఊరు. గడిపిన ఊరు. గాలి పీల్చిన ఊరు. నీరు తాగిన నేల. ఎంతోమంది మనుషులను, మనసులను చూసిన ఊరు. ఆ మట్టి వాసన, ఆ జ్ఞాపకాల నుంచే కథలు అల్లాలని ఎప్పుడో సంకల్పం చేసుకున్నాడు. మస్తిష్కాన్నే పుస్తకంగా చేసుకొని, గుండె గుడిలో కొన్ని కథలు అల్లుకున్నాడు. పురాణం సుబ్రహ్మణ్యశర్మ పూనికతో, వాటిని గుండె నుంచి తీసి, అక్షరబద్ధం చేశాడు. అవి చరిత్ర సృష్టించాయి. ఇంతటి కథకుడు మన తెలుగువాడు కావడం మన భాగ్యం. ఈ కథలు చదివితే తెలుగుదనం, తెలుగు సంస్కృతి, తెలుగు భాష చేరువవుతాయి. ఇటువంటి వారి కృషి వల్ల తెలుగు ఎప్పటికీ దూరమవదనే విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది.

# కార్పోరేట్లకు ఊడిగం మానాలి

ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. వ్యవసాయరంగంలో మనం ముందున్నాం. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి మనది. అది మరచి విదేశీ పెట్టుబడుల కోసం దేబురించడం సరికాదు. కార్పోరేట్లకు చేసే మేలు వల్ల అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల మీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడింది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచు తోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు,

సామాజిక బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పు కోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను



నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తు లో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్ మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**










**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. మహవీర్ గ్రూప్ ఆఫ్ ఇన్సిటిట్యూట్ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్‌లో భాగంగా కాలేజీలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ పోటీలలో వారు ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ కాలేజీ నుంచి వచ్చి ఇక్కడ వివిధ ఆటల పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులు అందరికి స్వాగతిస్తూ ఇంత మంచి కార్యాన్ని నిర్వహిస్తున్న మహవీర్ యాజమాన్యాన్ని అభినందించారు. గెలుపు ఓటమితో కూడిన స్పూర్తితో ముందుకు వచ్చిన విద్యార్థులకు యువకులందరికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సురేందర్‌రెడ్డి, ధనుంజయ్, చైర్మన్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఉషాశ్రీ, ఫిజికల్ డైరెక్టర్ సైదయ్య, మల్లికార్జున్, శ్రీకాంత్‌రెడ్డి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా స్పూర్తిని అలవర్చుకోవాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**





**గండిపేట్(క్రైం మిర్రర్):** యువత క్రీడా స్పూర్తిని అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి క్రికెట్ లీగ్‌లో భాగంగా మంగళవారం గెలుపొందిన టీమ్‌లకు ట్రోఫీలను అందజేశారు. కాటేదాన్ 11 కెప్టెన్ సంతోష్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్లల్లో 179 చేయగా జై హనుమాన్ 11 టీం కెప్టెన్ నోముల సతీష్ 20 ఓవర్లల్లో 179 చేయగా సూపర్ ఓవర్‌లో జై హనుమాన్ ఆరు బంతుల్లో 17 పరుగులు చేసింది. కాటేదాన్ 11 టీమ్ ఆరు బంతుల్లో ఆరు పరుగులు మాత్రమే చేయడంతో ఈ మ్యాచ్ విన్నర్‌గా జై హనుమాన్ 11 టీం కెప్టెన్ నోముల సతీష్‌కి విన్నర్‌గా ప్రకటించారు. రన్నర్‌అ కాటేదాన్ 11 టీం కెప్టెన్ సంతోష్‌ను ప్రకటించారు. ఈ పోటీల్లో జై హనుమాన్ టీమ్ విన్నర్‌గా నిలవగా కాటేదాన్ టీమ్ రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ట్రోఫీలను అందజేసి క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత అన్ని విభాగాల్లో అన్ని ఆట పోటీల్లో చురుగ్గా పాల్గొని ఆటలే కాకుండా రాజకీయాల్లో కూడా దైర్యంగా ముందుకు రావాలన్నారు. రాజేంద్రనగర్ నియోజవర్గ ప్రజలకు, యువతకు తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వారికి దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మ్యాన్ నిర్వహకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.వెంకటేష్, నోముల రాముయాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, అశోక్‌కుమార్, సోమ సందీప్‌గుప్తా, శశివ, పవన్, రాఘవేంద్రయాదవ్, మైసిరెడ్డి, గుమ్మడి కుమార్, రాజు, అరుణ్‌ముదిరాజ్, సురేష్, వెంకటరమణ, భాస్కర్ నేత, మల్లేష్ నేత, ధనంజయ్ నేత, రామకృష్ణా, అనిల్, సునీల్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ

## పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్.





గండిపేట్(క్రైం మిర్రర్): టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ చేయడంతో పాటు పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో ఆయన రెవెన్యూ విభాగం(టాక్స్ సెక్షన్) అధికకారుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆస్తిపన్ను లక్ష్య సాధనకు, రాబోయే ఆర్థిక సంవత్సరాంతాన్ని దృష్టిలో ఉంచుకోని పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసుల తరువాత కూడా పన్ను చెల్లించకపోతే డిస్ట్రెస్ నోటీసులు జారీ చేసి ఆ తరువాత ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. నివాస భవనాల పేరుతో అనుమతులు తీసుకోని కమర్షియల్ పొంది వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని నివాస, నివాసేతార పన్ను విధించేల చర్యలు తీసుకుంటామన్నారు. బకాయిలున్న యాజమానులు(ఏరియర్స్ ఇంట్రెస్ట్) వన్ టైమ్ సెటిల్మెంట్ 90 శాతం మాఫీ ఉండకపోవచ్చని, బకాయిదారులు తమ ఆస్తిపన్ను నిర్ణీత గడువులో చెల్లించి మహానగర్ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కోరారు. ప్రజలు తమ ఆస్తిపన్ను ఆసైన్ ద్వారా, మీసేవ కేంద్రాలలో బిల్ బిలెక్టర్ వద్ద చెల్లించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసి, టాక్స్ ఇన్‌స్పెక్టర్‌లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య అధికారులు వెంటనే స్పందించారు..





**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని బుద్వేల్ శ్రీరాం నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించింది. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ సూపర్వైజర్ వినయ్ కుమార్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పాటు, పత్రిక ప్రకటన ద్వారా సమస్యను అధికారులకు తెలియజేశారు. ఈ అంశంపై మంగళవారం అధికారులు వెంటనే స్పందించారు. డీజీఎం రేణుక, వర్క్ ఇన్‌స్పెక్టర్ రచ ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. వెంటనే చర్యలు తీసుకొని డ్రైనేజీ శుభ్రపరిచారు. అదనంగా, సమస్యకు స్థిరమైన పరిష్కారం కల్పించేందుకు కొత్త మ్యాన్‌హౌల్ ఏర్పాటు చేశారు. ఈ త్వరిత స్పందనకు క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానికులు, క్లబ్ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ అధికారుల తక్షణ చర్యలను ప్రశంసించారు. అదే విధంగా స్థానిక సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించే అధికారుల ప్రవర్తన ప్రజలకు సానుకూల సంకేతాలను అందిస్తోంధన్నారు

## మధుబన్ కాలనీలో ఏటీఎం సెంటర్ కాలబెట్టిన దుండగులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం సెంటర్‌లోని డబ్బులు దొంగలించడానికి ప్రయత్నించగా ఫలించలేదు. దీంతో ఏటీఎం మెషిన్‌ను తగలబెట్టి ఉండవచ్చని అనుమానం వ్యక్తం అవుతున్నాయి. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం ఆదివారం అర్థరాత్రి 3 గంటల సమయంలో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లి చూడగా ఏటీఎం మిషన్ కాలిపోవడంతో స్థానికులు గమనించి మంటలను ఆర్పేశారు. అప్పటికే ఏటీఎం మిషన్ పూర్తిగా దగ్ధం అయిపోయింది. మిషన్‌లో ఏడు లక్షల నగదు ఉన్నట్లు ఎస్‌బీఐ అధికారులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు తీరు పర్యవేక్షణలో భాగంగా రాష్ట్రమంతటా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుచున్నది పెద్దపెల్లి డిఎంహెచ్‌ఓ అన్న ప్రసన్న




పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో. ఈ నేపథ్యం లో మన జిల్లాలో కూడా ప్రత్యేక బృందాల తో తనిఖీ చేయడం జరుగుచున్నది . ఈ రోజు ప్రత్యేక బృందాల తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి , డా . జి . అన్నా ప్రసన్న కుమారి గారు మరియు కుటుంబ సంక్షేమ మరియు ప్రజారోగ్య శాఖ కమిషనర్ గారి కార్యాలయం నుండి వచ్చిన రాష్ట్ర పరిశీలకురాలు కూడా పాల్గొన్నారు. నేడు గోదావరిఖనిలోని లోటస్ స్కానింగ్ సెంటర్, విజయ ఫెర్టిలిటీ సెంటర్ లను తనిఖీ చేసారు. వీటి నిర్వహణ సక్రమంగా ఉందని అన్నారు. తర్వాత ధర్మారంలోని శ్రీ సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ లో గల స్కానింగ్ కేంద్రం ను తనిఖీ నిర్వహించారు. ఈ ఆసుపత్రిలో రికార్డు ల నిర్వహణ సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా . జి . అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ ల, మెడికల్ టెర్మినేషన్ అఫ్ ప్రెగ్నెన్సీ(ఎం. టి . పి.) చేసే ఆసుపత్రుల నిర్వాహకులు లింగ నిర్ధారణ చేసిన , చట్ట విరుద్ధ గర్భ స్రావాలు చేసిన యెడల కఠిన చర్యలు అనగా జరిమానా విధించడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా పెడతామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ అధికారులు డా . శ్రీరాములు , డా . వాణి శ్రీ , డేటా ఎంట్రీ ఆపరేటర్ సదానందం పాల్గొన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖా ధికారి పెద్దపల్లి

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 బుధవారం 5-3-2025

# మార్చి 10 న హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసి ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** దశాబ్దాల కళ కోట్లాది మంది ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు పాల్గొని మిలియన్ మార్చ్ తలపెట్టి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారులకు గత దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయాలపై నిరసనగా ఈ నెల10న హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్ ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రకటించారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మండల ఆటో నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ తెలంగాణ అంటేనే ప్రత్యేక అసత్వ ప్రతీక నిజాం కాలంలోనే తెలంగాణ అస్తిత్వ పోరాటం ముల్కీ నాన్ ముల్కీ రూపంలో అంకురించిందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ పౌరుషం తెలంగాణ అస్తిత్వం కు నిదర్శనమని తెలిపారు. ఇలాంటి తెలంగాణ పౌరులు అన్యాయాలు అక్రమాలు వివక్షతను ఏ మాత్రం సహించరని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలస పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి విజయవంతమైందని పేర్కొన్నారు. నీళ్లు నిధులు విధులు అన్ని దోపిడీకి గురై న తీరు రైతుల ఆత్మహత్యలు ఆకలి చావులు పాలమూరు వలసలు లేని పసి కందుల విక్రయాలు జరగని నిరుద్యోగుల ఆక్రందనలు వినిపించని ఓపెన్ కాస్ట్ ల కాష్టాలు కనిపించని అడవుల అన్యాక్రాంతం చెరువుల కబ్జా వనరుల తరలింపు లాండ్ సాండ్ డ్ర గ్స్ మాఫియా లు లేని విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే మన సామాజిక తెలంగాణలో మన నీళ్లు మన నిధులు మన విధులు కోసంమే కాకుండా విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు వేలాది మంది రక్త తర్పణం చేశారని తెలిపారు. 1969 లో తొలి తెలంగాణ ఉద్యమం ఆమరణ నిరాహార దీక్షతో ప్రారంభమైందని ఆనాడు జరిగిన ఉద్యమంలో 369 మంది మలిదశ ఉద్యమంలో 1200 మంది చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడ్డ మిగులు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చడం జరిగిందన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమాల ఫలితంగా రాష్ట్రాన్ని సామాజిక తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దకుండా భౌతిక తెలంగాణగా మార్చి అదే బంగారు తెలంగాణగా మభ్యపెడుతూ ఒకనాటి ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఒక నియంత వలె అప్రజాస్వామిక విధానాలతో గడిల నుండి దొరలు పాలించిన విధంగా ఫామ్ హౌస్ నుండి పాలిస్తూ ఉద్యమకారులను అణగదొక్కి ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించిన కేసిఆర్ కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు.కేసిఆర్ చేసిన తప్పులు తాము చేయమని తమ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఒకటిన్నర సంవత్సరం గడిచిపోయిన అమలు చేయకపోవడం దారుణం అన్నారు.కేసిఆర్ వలే తాము కూడా



మాటల గారడితో మభ్యపెడుతూ పాలన సాగించ వచ్చని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నట్లుగా ఉందని విమర్శించారు.ఇప్పటికే దశాబ్ద కాలం నుండి తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు తమ డిమాండ్లు నెరవేరుస్తారని ఎదురుచూస్తూ విసిగిపోయారని ఇక ఎదురు చూడటం ఉండదని ఇక ఎదురు తిరగడమేనన్నారు. పోలీసులు తుపాకులు ఎదురొడ్డి ముందుకు సాగుతూ జై తెలంగాణ అంటూ అమరవీరుల స్ఫూర్తితో మొత్తం ఉమ్మడి ఆంధ్ర పదేశ్ పికటిల్లే నినాదాలతో 2011 మార్చి 10న హైదరాబాద్ మహానగరంలోని నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన మిలియన్ మార్చ్ తెలంగాణ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది అని గుర్తు చేశారు. ఈ మార్చి 10 న మరోసారి మరో మిలీనియం మార్చ్ కు తెలంగాణ అమరవీరుల జాయింట్ యక్షన్ కమిటీ సిద్ధమైందని ఈ మరో మిలియన్ మార్చ్ లో తెలంగాణ వాదులంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు గుంటి పుల్లయ్య తీగలరా ములు అంబాలా రామారావు తునికిపాటి చారి వాడితీయ రాజేష్ పాలకుర్తి కృష్ణ ఫకృద్దీన్ మందడి వెంకటేశ్వర్లు అశోక్ సింగ్ బొల్లికొండ పాపయ్య ఊళ్ళోజు వెంకన్న కుర్రి ముత్తయ్య రామాంజనేయులు కుక్క సత్యం లక్ష్మి కాంతమ్మ ఉల్లంగి పద్మ నేలపట్ల వీరబాబు రామస్వామి అంజయ్య పెదపాక విజయ్ కుమార్ ఉపేందర్ కొంచర్ల గురవయ్య కర్ష పుల్లయ్య అంగిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో బాగంగా నూతనకల్ పోలీస్ స్టేషన్ ను సూర్యాపేట డిఎస్పి జి.రవి పరిశీలించారు. కార్యక్రమంలో రికార్డులు పరిశీలించి మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు.ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి సి.ఐ. నాయక్ ,నూతనకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేంద్ర నాథ్, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో లో అక్రమంగా రవాణా చేస్తున్న 30 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.



**పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రామగుండం పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి బోర్డ్ వద్ద, బెల్లంపల్లి నుండి నుండి తాండూరు వైపుగా వైపుగా ఆటో (%ఖా15ఖజు% 2353 ) ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఆటోలో తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నిందితుడి వివరాలు

1) దుర్గం. శ్రీకాంత్ S/o. అరుణ్ age.26, Occ%. డ్రైవర్. Caste.Sc, నేతకాని. S/oతంగెళ్ళపల్లి of తాండూర్.

2) బుల్లి.చందు S/oతిరుపతి, Age.23 Occ. కూలి, Caste. ముదిరాజ్, S/o తంగళ్ళపల్లి of తాండూర్

3) కనుగుల తిరుపతి - భూమయ్య %ూస్త్రవ.28,ావిఎ%. కూలి, %ఝుర్వ%. కుమ్మరి R/o. తంగళ్ళపల్లి

**పరారిలో ఉన్న వారు..**

గోవిందుల శ్రీనివాస్ S/o. మల్లయ్య Age.44,Caste%. యాదవ్

R/o. తంగేళ్ల పల్లి, తాండూర్ స్వాదినపరుచుకున్న 30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, ఆటో మరియు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం తాండూర్ ఎస్ఐ గారికీ అప్పగించడం జరిగింది.

యువత ను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తాం

నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేసే యువకులతో టీం లు ఏర్పాటు

## ఆశా కార్యకర్తలకు పలు సూచనలు



**వాజేడు, మార్చి 04, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ రహీల్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి శిక్షణ ఇచ్చి, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకత, ప్రాముఖ్యత గురించి ఆశా కార్యకర్తలకు వివరించారు. అసంక్రమిత వ్యాధులైన బీపి, షుగర్ వ్యాధుల గురించి స్క్రీనింగ్ చేసి వ్యాధులను గుర్తించి చికిత్సనిచ్చి ప్రమాదభరిత పరిస్థితులు కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనల చేశారు. ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా వడగాలుల వలన వడదెబ్బతో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలిపి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. అనంతరం అన్ని జాతీయ కార్యక్రమాల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రహీల్, హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## బీఎస్పి వాజేడు మండల నూతన కమిటీ ఎన్నిక

### రాజ్యాంగ పరిరక్షణకై బీఎస్పితో కలిసిరండి

### నియోజకవర్గ ఇన్చార్జ్ తడికల శివకుమార్

**వాజేడు, మార్చి 04, క్రైమ్ మిర్రర్ న్యూస్:** రాజ్యాంగ పరిరక్షణకై బహుజన సమాజ్ పార్టీతో కలిసి రావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, భద్రాచలం నియోజకవర్గ అదనపు ఇంచార్జ్ తడికల శివకుమార్ అన్నారు. వాజేడు మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశాన్ని భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షుడు, వాజేడు మండల ఇంచార్జ్ కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాజ్యాంగ రక్షణకై పాటుపడుతుందని, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 12 నుండి 35 వరకు ఉన్న ప్రాథమిక హక్కుల సంరక్షణకై నిరంతరం పోరాడుతుందని, భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1950 కి పూర్వం నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల ప్రజలని ఎస్టీ జాబితాలో చేర్చాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగపరంగా చెప్పినప్పటికీ పాలక ప్రభుత్వాలు అది నెరవేర్చటంలో వైపల్యం చెంది కొన్ని వర్గాల మధ్య అనేక సమస్యలకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 14, ఆర్టికల్ 17, ఆర్టికల్ 21, అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిష్కారం కొరకు బహుజన్ సమాజ్ పార్టీకీ ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, ఆధిపత్య కులాలలోని పేదలు, మహిళలు రాజ్యాధికారం అందించడం ద్వారా సమస్యలన్ని పరిష్కారం అవుతాయని పునరుద్ఘాటించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షుడు కొండ చరణ్ వాజేడు మండల బీఎస్పీ నూతన అధ్యక్షుడుగా కారం చిరంజీవికి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కొండ చరణ్ మాట్లాడుతూ భవిష్యత్తు రాజకీయాలు బహుజన వాదానిదేనని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, బహుజనులు అంతా బీఎస్పి తో కలిసి రావాలని కోరారు. అదేవిధంగా కారం చిరంజీవి తన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు ఇచ్చి మండల కమిటీని నియమించుకున్నారు. వాజేడు మండల ఉపాధ్యక్షుడుగా దుర్గం దేవ సహాయం, ప్రధాన కార్యదర్శిగా జనగం కేశవరావు, కోశాధికారిగా జాడి రామకృష్ణ, కార్యదర్శి సాధనపెల్లి మోహన్ రావు, మండల ఇసీ నెంబర్ కుమ్మరి సర బాబు లను నియమించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు సెక్టార్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి నాయకులు కావేరి మధు, సప్పిడి సాంబశివరావు, కుమ్మరి ఏసు, సప్పిడి రాంబాబు, సప్పిడి బాబు, ఎస్.కె అజ్జు, గజ్జల శివ, గజ్జల శేషు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట 7మంది బైండోవర్...!

### వివరాలు తెలిపిన ఎస్సై కే.అరుణ్ కుమార్..

**క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** నవాబ్ పేట్ మండలం ఆర్కతల,కేశవ పల్లి,వికారాబాద్ మండలం గిరిగెంట్ పల్లి,గ్రామాలకు చెందిన 7 వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టిని రవాణా చేసిన కేసులో మంగళవారం నవాబ్ పేట్ తహసీల్దార్ జయరాం ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై అరుణ్ కుమార్తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గత నెల 24న అక్రమ ఎర్రమట్టిని తరలిస్తూ పట్టుబడిన జెసిబి,టిపట్ల డ్రైవర్లను మండలం మెజిస్ట్రేట్ ఎమ్మార్వో ఎదుట మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.మరొకసారి ఇదే తప్పు తిరిగి చేస్తే ఆకాపరమైన చర్యలతో పాటు లక్ష వరకు జరిమాన విధిస్తామని తహసీల్దార్ జయరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తహసీల్దార్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రైతులను మోసం చేస్తున్న మొక్కజొన్న డీలర్స్

### రైతుల గోస పట్టించుకోని అధికార యంత్రాంగం

### మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ



వాజేడు, మార్చి 04, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగాల గ్రామపంచాయతీ పరిధిలోగల రైతులు బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని పొడపాటి ఆదిలక్ష్మి, ఇల్లెందుల వేణుబాబు, లేగల నాగేశ్వరరావు, మాడుగుల నరసింహారావు, లేగల పెదబాబు, గగ్గూరి సంజీవరావు, ఇల్లెందుల చిరంజీవి అను రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా రైతుల పంట నష్టాన్ని ఎమ్మార్పీఎస్ వాజేడు మండల అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, రైతులతో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించి మాట్లాడుతూ కొంగాల పంచాయతీ పరిధిలోని రైతులకు ఎకరానికి నాలుగు టన్నుల దిగుబడి వస్తుందని మాయమాటలు చెప్పి హైటెక్ కంపెనీ వెంకటాపురం మండలానికి చెందిన డీలర్ దగ్గర విత్తనాలు తెచ్చి పంట సాగు చేశారని, ఆరు కాలం కష్టపడి రైతులు పంట సాగు చేస్తే ఒక్కగింజ కూడా పోసుకోలేదని, దిగుబడి రాకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని, ఈ విషయంపై గత వారంరోజుల క్రితం మండల వ్యవసాయ శాఖ ఏఈఓ రాధిక మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతుల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ నాలుగు ఎకరాలు చేసిన రైతుకి అర ఎకరం నష్టపరిహారం కింద పరిగణలోకి తీసుకోవడం సరి కాదని, ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు పేట సమ్మాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు లేగల రవి మాదిగ, కార్యదర్శి మాడుగుల జ్యోతి ప్రసాద్ మాదిగ, కేసరి రాజు మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లేగల.ప్రవీణ్ మాదిగ, సత్యనారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 5-3-2025


# ఎఐటియుసి అంగన్ వాడీ నాయకుల అక్రమ అరెస్టులు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఎఐటియుసి కి చెందిన అంగన్ వాడీ టీచర్లను, నాయకులను సోమవారం అర్ధరాత్రి నుండి అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లలో అక్రమంగా బంధించటాన్ని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ %ు% హెల్పర్స్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. రాష్ట్రంలోని పోలీసులు ముందస్తు నోటీసు సమాచారం ఇవ్వకుండా అంగన్‌వాడీ టీచర్ల ఇండ్లపై పోలీసు వాహనాలతో వచ్చి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో బంధించటం అప్రజా స్వామి కమని ఎఐటియుసి అనుబంధ సంఘం అంగన్‌వాడీ అసోసియేషన్ ఏలాంటి పోరాట పిలుపు ఇవ్వకుండా ఇంటలిజెన్స్ వ్యవస్థ అర్ధరాత్రి కలలు కని తెల్లవార్లు ఎఐటియుసి అంగన్‌వాడీ నాయకులను, టీచర్లను భయభ్రాంతులకు గురిచేసి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించటం సైరానది కాదని అన్నారు. అరెస్టు కాబడిన అంగన్‌వాడీ టీచర్లను, నాయకులకు కనీసం మంచినీరు కూడా ఇవ్వకుండా పోలీస్ స్టేషన్‌లలో పెట్టి 4 గంటల వరకు వదిలేది లేదని పోలీసులు భీష్మించి కూర్చోవటాన్ని వారు తప్పుబట్టారు. అక్రమ అరెస్టుల గురించి తెలుసుకున్న ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఇంటలిజెన్సీ అధికారులను సంప్రదించగా అరెస్టు చేయడానికి గల కారణాలు మాకు తెలియదని వారు చెప్పటాన్ని బట్టి చూస్తే పోలీసులే ఏకపక్షంగా కార్మిక నాయకురాండ్లపై తప్పుడు పద్దతులో అరెస్టు చేసి పోలీసులు నిర్భందించటం మానవ హక్కులకు వ్యతిరేకమని వారు అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ఎవరికైనా ఉందని కానీ ఎఐటియుసి ఏలాంటి నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకున్నా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వేధింపులకు గురిచేసినందుకు పోలీస్ అధికారులు తప్పుచేశారని వారు తెలిపారు. ఈ విధంగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్న అక్రమ అరెస్టులను ఆపాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునారవృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర కోశాధికారి ప్యారీజాన్‌తో పాటు కవిత, ఉమాదేవి, సులోచన, రమ, సుశీల, సుచిత్ర, శోభ, రమాలను తెల్లవారు జామున 5 గంటల నుండి రాష్ట్ర వ్యాపితంగా అరెస్టులు చేసి, అక్రమ నిర్భందాలకు గురిచేసిన పోలీసు అధికారులను, ప్రభుత్వ తీరును వారు ఖండిరచారు. అరెస్టు చేసిన వారందర్నీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కోరారు.

## ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసిన తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్



**చౌటుప్పల్ మార్చి 04, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసీసీ నూతన ఇన్చార్జిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్ ను నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ%ూ% మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో యువతకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుందనడానికి మీనాక్షి నటరాజన్ నియామకం ఉదాహరణగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యం కల్పించాలని వారిని ఆయన కోరినట్లు తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణ శాస్త్రియంగా చేయాలి

**- మాదిగలకు కమిషన్ నివేదిక ప్రకారం 11% కేటాయించాలి**

**- మంత్రి వర్గ విస్తరణ లో మాదిగలకు 2 పదవులు కేటాయించాలి**

**- నేటి నుండి ఈనెల 10 వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో ప్రదర్శన లు చేపట్టాలి**

**- మందకృష్ణ మాదిగ**

**చౌటుప్పల్ మార్చి 04, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్టంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఈ నెల నేటి నుండి 10వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలి అని పిలుపునిస్తూ మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులను కేటాయించాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి మండల, గ్రామాల నుంచి మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొడ్డు గణేష్ మాదిగ, బోయ శ్రీకాంత్, బోయ అరవింద్, బోయ నవీన్, బోయ శివ, బోయ ఆకాష్, బోయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్పిత స్టోరీ తో నిర్మించిన చావా సినిమా విడుదల నిలిపివేయాలి

**ఖమ్మం పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి మహమ్మద్ రసూల్(రఫీ )**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** చావా కల్పిత కథ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలలో విడుదల నిలిపివేయాలని ఖమ్మం పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి మైనార్టీ నాయకులు మహమ్మద్ రసూల్(రఫీ ) ప్రభుత్వాన్ని కోరారు. కల్పిత కథలతో ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా సినిమా ఉన్నదని మత విద్వేషాలు చెల్లరేగే అవకాశం ఉందని ప్రశాంతంగా ఉన్న తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లలో ఇలాంటి సినిమాలు ప్రజల మధ్య వర్గాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగానే చర్యలు తీసుకొని విడుదల నిలిపివేయాలని కోరారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ కనకం.మొగులయ్య



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే తెలంగాణలోని ముఖ్యంగా కుల్కచర్ల మండల విద్యార్థిని విద్యార్థులకు కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మెన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కనకం మొగులయ్య విద్యార్థులకు శు భాశీస్సులు చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని,మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.మీ మంచి భవిష్యత్తుకి ఇది ఒక పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.మంచి ఫలితాలతో కుల్కచర్ల మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## టీజేఎస్ జిల్లా బాధ్యులు, మళ్లీ దశ ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన బత్తుల సోమయ్య


**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన షేక్ సర్దార్ హుస్సేన్, భట్టు రాజేందర్ లను తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి బత్తుల సోమయ్య మంగళవారం ఖమ్మంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారులకు టీజేఎస్ పార్టీలో కీలక పదవులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలని బత్తుల సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారుల పోరాటానికి మద్దతు తెలపాలని కోరారు.



## ఇంటర్ విద్యార్థులకు మాజీ లెక్చరర్ సూచనలు, సలహాలు

**పరీక్ష కేంద్రాలకు ధైర్యంగా వెళ్ళండి చిరునవ్వుతో తిరిగిరండి**

**కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాజీ లెక్చరర్ / లీడ్ ఇండియా అధినేత**



**మహేశ్వరం ప్రతినిది క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలో నేడు జరుగుతున్న ఇంటర్ విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చిన మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కే ఎల్ ఆర్ విద్యార్థులు పరిక్షల సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు ఆరోగ్యంగా ఉండండి - ఆనందంగా పరీక్షలు రాయండి.ఆందోళన చెందితే చదివిన అంశాలు మార్చిపోతారు కావున ధైర్యంగా ఉండి చదివిన పాఠాలను మననం చేసుకోండి.ఏదైనా ఒక్క పరీక్ష బాగా రాయకున్నా... మరో పరీక్షకు సన్నద్ధం కండి బాధపడొద్దు.వేసవిని దృష్టిలో పెట్టుకుని పరీక్షకు వెళ్లే ముందు మంచినీరుం మజ్జిగ ం నిమ్మరసం తాగండి.నిద్రాహారాలు మాని రాత్రి మొత్తం చదివి అనారోగ్యం పాలుకావొద్దు. వేళకు తినండి... వేళకు నిద్రపోండి. సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుని రిలాక్స్ గా ఉండండి. పేపర్ ఇవ్వగానే ఒక్కసారి మొత్తం చదవండి.తల్లిదండ్రులు సైతం మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా పరీక్షాకాలంలో పిల్లలకు ధైర్యం ఇవ్వాలి. పౌష్టికాహారం, నీరు, ట్రాన్స్ పోర్ట్ ఇబ్బందులు లేకుండా సమయానికి అందేలా చూడాలి.పరీక్షాకాలంలో బయటి ఆహార పదార్థాల జోలికి వెళ్లవద్దు.పరీక్షకు ముందు రోజు పెన్నులు, హాల్ టికెట్ అవసరమైన పరికరాలు సిద్ధం చేసుకోవాలి. పరీక్ష నియమం ప్రకారం డ్రెస్ కోడ్ పాటించండి - ఎలక్ట్రానిక్ వస్తువులను హాల్ లోకి తీసుకుపోవద్దని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

**మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు**

**జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

హైదరాబాద్: అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అ÷-దదె బస్సులను కేటాయించనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మీ పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తు?న్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# బాబర్, రిజ్వాన్‌పై వేటు

### కివీస్ టూర్‌కు పాకిస్థాన్ టీ20 జట్టులో భారీ మార్పులు

లాహెూర్: స్వదేశంలో జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఘోరంగా విఫలమై లీగ్ దశలో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే నిష్క్రమించిన పాక్ జట్టులో భారీ మార్పులకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) శ్రీకారం చుట్టింది. ఈనెల 16 నుంచి న్యూజిలాండ్‌తో జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు గాను ఆ జట్టు సారథి మహ్మద్ రిజ్వాన్‌తో పాటు స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌పై వేటు వేసింది. గత కొంతకాలంగా పొట్టి ఫార్మాట్‌లో ఈ ఇద్దరూ మరీ నెమ్మదిగా ఆడుతూ తీవ్రస్థాయిలో విమర్శలెదుర్కుంటున్నారు. చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడిన రెండు మ్యాచ్‌లలో అదే ఆటతీరుతో విఫలమైన నేపథ్యంలో పీసీబీ కఠిన చర్యలకు ఉపక్రమించింది. రిజ్వాన్‌ను టీ20ల నుంచి తప్పించిన పీసీబీ.. యువ బ్యాటింగ్ ఆల్‌రౌండర్



సల్మాన్ అలీ అఘాకు సారథ్య బాధ్యతలు అప్పగించింది. చాలాకాలం తర్వాత షాదాబ్ ఖాన్ జట్టులోకి రాగా అతడికి వైస్ కెప్టెన్సీ దక్కింది. అయితే టీ20లలో స్థానం దక్కించుకోలేకపోయినా వన్డేలలో మాత్రం రిజ్వాన్, బాబర్ తమ స్థానాలను నిలుపుకున్నారు. కానీ స్టార్ పేసర్లు హరీస్ రౌఫ్, షహీన్ షా అఫ్రిది వన్డే జట్టుకు ఎంపిక కాలేదు. హెడ్‌కోచ్ అకీబ్ జావేద్‌పై వేటు పడుతుందని ఊహాగానాలు వినిపించినా పీసీబీ మాత్రం అతడిని కొనసాగించింది.



# మెయిన్ 'డ్రా'కు శ్రీకాంత్ అర్హత

పారిస్ (ఫ్రాన్స్): ఓర్లీన్స్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రపంచ మాజీ నంబర్‌వన్, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్‌లో శ్రీకాంత్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలుపొందాడు. తొలి రౌండ్‌లో ప్రపంచ 45వ ర్యాంకర్ శ్రీకాంత్ 21-8, 21-14తో మాడ్స్ క్రిస్టోఫర్సన్ (డెన్మార్క్)పై గెలిచాడు. అనంతరం రెండో రౌండ్‌లో శ్రీకాంత్ 21-11, 14-21, 21- 12తో అర్నాడ్ మెర్కెల్ (ఫ్రాన్స్)పై విజయం సాధించాడు. 55 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ మూడో గేమ్‌లో ఒకదశలో వరుసగా తొమ్మిది పాయింట్లు సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. భారత్‌కే చెందిన మరో ప్లేయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ కూడా మెయిన్ 'డ్రా'కు చేరుకున్నాడు.

# డ్రెస్సింగ్ రూమ్‌లో ఫ్యామిలీకి 'నో ఎంట్రీ'

### ప్లేయర్లంతా టీమ్ బస్సులో ప్రయాణించాల్సిందే

### ఐపీఎల్‌లోనూ బీసీసీఐ కఠిన నిబంధనలు



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందర్భంగా పాటించాల్సిన నిబంధనల అంశంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కఠినంగా వ్యవహరించాలని భావిస్తోంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో భారత జట్టు టెస్టు సిరీస్ 'వైట్‌వాష్' కావడంతో పాటు... ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు అర్హత సాధించలేకపోవడంతో నిబంధనలను పక్కాగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించే సమయంలో కూడా భారత ఆటగాళ్లు టీమ్ బస్సుల్లోనే ప్రయాణించాలని వెల్లడించింది. ' ఆటగాళ్లు తప్పకుండా జట్టు సభ్యులతో కలిసి 'టీమ్ బస్'లోనే ప్రయాణించేలా చూడాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ మేరకు ఫ్రాంచైజీ యాజమాన్యాలకు సూచించింది. ఆటగాళ్లు, సహాయక సిబ్బంది కుటుంబ సభ్యులను డ్రెస్సింగ్ రూమ్‌లోకి అనుమతించకూడదని బీసీసీఐ నిర్ణయించింది. ప్రాక్టీస్ రోజుల్లోనూ దీన్ని కొనసాగించాలని సూచించింది. అనుమతించిన సిబ్బంది మినహా డ్రెస్సింగ్ రూమ్‌లోకి మరెవరికీ ప్రవేశం కల్పించకూడదని ప్రకటించింది. ' ప్లేయర్ల స్నేహితులు, సన్నిహితులు ఇతర వాహనాల్లో ప్రయాణిస్తూ... హాస్పిటాలిటీ ప్రాంతం నుంచి మ్యాచ్ ప్రాక్టీస్ చూడొచ్చు. నెట్ బౌలర్లు, త్రోడౌన్ స్పెషలిస్టులు కూడా బీసీసీఐ నుంచి అనుమతి తీసుకోవాల్సిందే. ' ఐపీఎల్ సందర్భంగా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించడం సాధ్యం కాదని పేర్కొన్న బీసీసీఐ... 'ఆరెంజ్ క్యాప్', 'పర్పుల్ క్యాప్' సాధించిన ఆటగాళ్లు మ్యాచ్ ఆరంభంలో కనీసం రెండు ఓవర్ల పాటైనా వాటిని ధరించాలని సూచించింది. మ్యాచ్ అనంతరం బహుమతి ప్రదానోత్సవంలో ప్లేయర్లు స్లీవ్‌లెస్ జెర్సీలను ధరించకూడదని బీసీసీఐ వెల్లడించింది. ' మార్చి 22 నుంచి కోల్‌కతాలో ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానుండగా... దానికి ముందు ఈ నెల 20న ముంబై వేదికగా కెప్టెన్‌ల సమావేశం జరగనుంది.

# కంగారూలను కొట్టేసి

### సెమీస్‌లో భారత్ చేతిలో చిత్తయిన ఆస్ట్రేలియా

### చాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడోసారి ఫైనల్‌కు టీమ్‌ఇండియా

### కీలక పోరులో కోహ్లీ విజృంభణ

### రాణించిన శ్రేయాస్, రాహుల్

### స్మిత్, కేరీ పోరాటం వృథా





ఏడాదిన్నర క్రితం కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానులకు అంతులేని ఆవేదనను మిగిల్చిన కంగారూలపై రోహిత్ సేన కసితీరా ప్రతీకారం తీర్చుకుంది. 2023 డబ్ల్యూటీసీ ఫైనల్‌తో పాటు ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పరాభవాలకు బదులు తీర్చుకుంటూ ఆసీస్‌ను సెమీస్‌లో మట్టికరిపించింది. బౌలింగ్‌లో స్మిత్ సేనను మోస్తరు స్కోరుకే కట్టడిచేసిన టీమ్‌ఇండియా.. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ, ఐసీసీ టోర్నీలలో నిలకడగా ఆడే శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ మెరవడంతో చాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుంది. కోహ్లీ మరోసారి కళాత్మక ఇన్నింగ్స్‌తో కంగారూలను కంగారెత్తించాడు. తక్కువ స్కోరును కాపాడుకునేందుకు ఆసీస్ కడదాకా పోరాడినా ఆ జట్టుకు పరాభవం తప్పలేదు. దుబాయ్: బదులు తీరింది! గత రెండు ఐసీసీ టోర్నీలలో భారత కప్పు ఆశలపై నీళ్లు చల్లిన వరల్డ్ చాంపియన్స్ ఆస్ట్రేలియాపై భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. చాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీస్‌లో భాగంగా దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన పోరులో భారత్ 4 వికెట్ల తేడాతో నెగ్గి ఫైనల్‌కు చేరుకుంది. కంగారూలు నిర్దేశించిన 265 పరుగుల ఛేదనను రోహిత్ సేన 48.1 ఓవర్లలో పూర్తిచేసి ఈ టోర్నీలో వరుసగా మూడోసారి ఫైనల్ చేరింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ (98 బంతుల్లో 84, 5 ఫోర్లు) మరో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో మెరవగా శ్రేయాస్ అయ్యర్ (62 బంతుల్లో 45, 3 ఫోర్లు), కేఎల్ రాహుల్ (34 బంతుల్లో 42 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ తరపున సారథి స్టీవ్ స్మిత్ (96 బంతుల్లో 73, 4 ఫోర్లు, 1 సిక్స్), అలెక్స్ కేరీ (57 బంతుల్లో 61, 8 ఫోర్లు, 1 సిక్స్) ఆదుకోవడంతో ఆ జట్టు పోరాడగలిగే స్కోరును సాధించింది. భారత బౌలర్లలో షమీ (3/48), జడేజా (2/40), వరుణ్ (2/49), అక్షర్ (1/43) ఆసీస్‌ను కట్టడి చేశారు. కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా మధ్య బుధవారం జరుగబోయే రెండో సెమీస్ విజేతతో భారత్ ఈనెల 9న టైటిల్ పోరులో తలపడనుంది.

**నిలబడ్డ కోహ్లీ, శ్రేయాస్**

మోస్తరు ఛేదనలో రోహిత్ (28), గిల్ (8) త్వరగానే నిష్క్రమించినా కోహ్లీ, శ్రేయాస్ నిలబడ్డారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 91 పరుగులు జోడించి భారత విజయంలో కీలకపాత్ర పోషించారు. పాక్‌తో మ్యాచ్‌లో మాదిరిగానే కోహ్లీ.. మరో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ మ్యాచ్‌కూ భిన్నంగా స్పందిస్తున్న పిచ్‌పై కోహ్లీ, శ్రేయాస్ తమ అనుభవన్నంతా రంగరించి కంగారూలకు ఏమాత్రం అవకాశమివ్వకుండాఆడారు. రోహిత్ 7, 15 పరుగుల వద్ద కనోలి, లబూషేన్ క్యాచ్‌లు జారవిడిచినా దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఫామ్‌లో ఉన్న గిల్‌ను డ్వార్షుయిస్ ఐదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయగా కనోలి 8వ ఓవర్లో రోహిత్ లెగ్‌బిఫోర్‌గా నిష్క్రమించాడు. ఈ క్రమంలో కోహ్లీ, శ్రేయాస్ ద్వయం వికెట్ల పతనాన్ని అడ్డుకుంది. కనోలి 10వ ఓవర్లో రెండు బౌండరీలు బాదిన శ్రేయాస్.. జంపా, సంఘా, మ్యాక్స్‌వెల్‌ను సమర్థంగా ఎదుర్కొని పరుగులు రాబట్టాడు. మరో ఎండ్‌లో కోహ్లీ కూడా స్ట్రైక్ రొటేట్ చేస్తూ రన్ రేట్ పడిపోకుండా జాగ్రత్తపడ్డాడు. జంపా 25వ ఓవర్లో బౌండరీతో తన కెరీర్‌లో 74వ అర్ధ సెంచరీ పూర్తియింది. కానీ జంపా వేసిన 27వ ఓవర్లో శ్రేయాస్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అక్షర్ (27) ఓ భారీ సిక్స్, ఫోర్‌తో వేగంగా ఆడేందుకు యత్నించాడు. కానీ ఎల్లీస్ 35వ ఓవర్లో ఇన్‌సైడ్ ఎడ్జ్‌తో బౌల్డ్ అయ్యాడు. కోహ్లీ, అక్షర్ నాలుగో వికెట్‌కు 44 పరుగులు జోడించారు. 39వ ఓవర్లో 200 పరుగులు మార్కును దాటి లక్ష్యం దిశగా సాగుతున్న భారత్‌ను జంపా మరోసారి దెబ్బకొట్టాడు. అతడి 43వ ఓవర్లో కోహ్లీ.. లాంగాన్ వద్ద డ్వార్షుయిస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కానీ అప్పటికే క్రీజులో నిలదొక్కుకున్న రాహుల్.. హార్దిక్(28), జడేజా(2 నాటౌట్) అండతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.

**స్మిత్, కేరీ పోరాటం**

బౌలింగ్ బలహీనంగా ఉన్నప్పటికీ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న ఆస్ట్రేలియా.. భారత స్పిన్నర్ల ధాటికి తలొగ్గక తప్పలేదు. షమీ తన రెండో ఓవర్లోనే ఓపెనర్ కనోలిని డకౌట్ చేసి భారత్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. టీమ్‌ఇండియాకు కొరకరాని కొయ్య అయిన హెడ్ (39) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. వరుణ్.. తాను వేసిన తొలి ఓవర్ (ఇన్నింగ్స్ 9వ)లో రెండో బంతికే హెడ్‌ను ఔట్ చేయడంతో మెన్ ఇన్ బ్లూ ఊపిరి పీల్చుకుంది. అయితే స్మిత్.. క్రీజులో అడ్డుగోడలా నిలబడ్డాడు. మొదట హెడ్‌తో ఆ తర్వాత లబూషేన్ (29), కేరీతో అతడు కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. స్మిత్, లబూషేన్ ద్వయాన్ని విడదీయడానికి రోహిత్.. అక్షర్, జడేజా, వరుణ్‌తో నిరాటంకంగా దాడి చేయించాడు. ఎట్టకేలకు జడేజా 23వ ఓవర్లో లబూషేన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకుని పార్ట్‌నర్‌షిప్ బ్రేక్ చేశాడు. అదే ఊపులో జడ్డూ.. ఇంగ్లిస్ (11)నూ వెనక్కిపంపాడు. కానీ స్మిత్‌కు జతకలిసిన కేరీ భారత స్పిన్నర్లపై ఎదురుదాడికి దిగాడు. 69 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న స్మిత్.. ఐసీసీ నాకౌట్‌లలో తానెంత విలువైన ఆటగాడో మరోసారి నిరూపించుకున్నాడు.

**సంక్షిప్త స్కోర్లు**

**ఆస్ట్రేలియా:** 49.3 ఓవర్లలో 264 ఆలౌట్ (స్మిత్ 73, కేరీ 61, షమీ 3/48, జడేజా 2/40)బీ భారత్: 48.1 ఓవర్లలో 267/6 (కోహ్లీ 84, శ్రేయాస్ 45, జంపా 2/60, కనోలి 1/37)

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## సెబీమాజీ చీఫ్ మాధవి పురి బచ్‌కు ఊరట

### ఎసిబి కోర్టు ఉత్తర్వులపై బాంబే హైకోర్టు స్టే

**ముంబై,(క్రైమ్ మిర్రర్):** సెబీమాజీ చీఫ్ మాధవి పురి బచ్‌కు బాంబే హైకోర్టు లో ఊరట లభించింది. తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులపై మాధవి పురి బచ్‌తో పాటు మరో అయిదుగురు ఉన్నతాధికారులు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. నాలుగు వారాల పాటు కింది కోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తూ తాజాగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. పూర్తిస్థాయి పరిశీలన లేకుండా కింది కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఇరువర్గాల వాదనలు పరిశీలించిన తర్వాత వాటిని నిలిపివేస్తున్నాం' అని ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. స్టాక్ఎక్స్ఛేంజ్‌లో కంపెనీలను లిస్ట్ చేయడంలో పెద్దఎత్తున ఆర్థిక మోసం, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ థానేకు చెందిన జర్నలిస్ట్ సపన్ శ్రీవాత్సవ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రత్యేక న్యాయమూర్తి ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. మాధవి పురి బచ్ (ఓజీటరజీశితి ÷ఔబీసతి ఃబీఇఠ)తో సహా ఐదుగురు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఆదేశాలు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా మాధవి పురి బచ్ పలు వివాదాల్లో చిక్కుకున్నారు. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధవి పెట్టుబడులు పెట్టారని గతేడాది ఆగస్టులో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. ఇందులో తన భర్త ధావల్ బచ్‌కు కూడా పెట్టుబడులు ఉన్నాయని పేర్కొనడం చర్చకు దారితీసింది.

# విసిల రాజీనామాలపై సభలో రగడ

### ఎవ్వరినీ బెదిరించాల్సిన అసవరం లేదు

### మండలిలో చర్చ సందర్భగా లోకేశ్ స్పష్టీకరణ

### ఆధాఆలు చూపినా వియరణ లేదన్న బొత్స



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వీసీల రాజీనామా అంశంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. వైకాపా ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్‌ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా అని ప్రశ్నించారు. 'రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్‌రెడ్డి.. వైకాపా కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు. వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు. విచారణ చేయకుండా సవాల్ విసిరారని.. ఈ రోజు ఏమైందని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక దాబాయింపు, బుకాయింపులు, పరుష పదజాలంతో దూషణలు చేశారన్నారు. విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. వీసీలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం విద్యా వ్యవస్థకు కళంకమని ఎమ్మెల్సీ అన్నారు. వీసీలుగా క్వాల్గి÷డ్ వాళ్ళను మాత్రమే నియమిస్తారని... దానికి ఒక కమిటి ఉందని తెలిపారు. వీసీలుగా క్వాల్గి÷డ్ కానీ వాళ్ళని నియమిస్తే విచారణ జరపాలన్నారు. ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో రాజీనామా చేయాలని ఆదేశించారని.. అన్న దానిపై విచారణ జరపాలని అడుగుతున్నామన్నారు.

## 15కిలోల బంగారం తరలింపు

### డిఆర్ఐ అధికారులకు పట్టుబడిన కన్నడ నటి

**బెంగళూరు,(క్రైమ్ మిర్రర్):** బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చారనే కారణంతో కన్నడ నటి రాన్యా రావ్ అరెస్టు అయ్యారు. దుబాయ్ నుంచి ఆమె తీసుకొచ్చిన దాదాపు 15 కేజీల బంగారాన్ని బెంగళూరు విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాన్యా ఇటీవల తరచూ దుబాయ్ వెళ్లి వస్తుండడంతో ఆమెపై నిఘా పెట్టారు. గత 15 రోజుల్లో 4 సార్లు దుబాయ్ వెళ్లొచ్చిన రాన్యా.. ఎలాంటి అనుమానం రాకుండా.. గోల్డ్ బిస్కెట్లను దుస్తుల్లో దాచి, తీసుకొచ్చేవారని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రణాళిక ప్రకారం తాజాగా ఆమెను అరెస్ట్ చేశారు. కర్ణాటకకు చెందిన ఓ పోలీసు అధికారికి రాన్యా బంధువని సమాచారం. డీఆర్ఐ అధికారులు ప్రశ్నించగా.. తాను డీజీపీ కుమార్తెనని చెప్పి.. ఇంటి వద్ద డ్రాప్ చేసేందుకుగానూ ఆమె పోలీసులకు కాల్ చేసినట్టు తెలిసింది. అసలు పోలీసు అధికారులతో రాన్యాకు సంబంధమేంటి? ఆ స్మగ్లింగ్‌లో వారి ప్రమేయం ఏమైనా ఉందా? అన్న కోణంలో డీఆర్ఐ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. కిచ్చా సుదీప్ హీరోగా నటించిన 'మాణిక్య' చిత్రంతో తెరంగేట్రం చేశారు రాన్యా రావ్. ఆ తర్వాత 'వాఘూ', 'పటాకీ' సినిమాల్లో నటించారు.

## ఆదోనికి పోసాని తరలింపు



**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటాడుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలించారు.

## పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం



**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది రౌండ్లకు గానూ, మంగళవారం తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో చివరి రౌండ్ పూర్తయ్యే సరికి ఆయనకు 82,320 ఓట్ల ఆధిక్యం వచ్చింది. 7వ రౌండ్ ముగిసే సరికి ఆయనకు 1,18,070 ఓట్లు వచ్చాయి. మొత్తం 2,41,873 ఓట్లు పోలవగా, ఏడో రౌండ్ పూర్తయ్యే సరికి 21,577 చెల్లని ఓట్లుగా గుర్తించారు. దీంతో 50 శాతానికి పైగా ఓట్లు సాధించడంతో ఆలపాటిని విజేతగా ప్రకటించారు. ఇక తొమ్మిదో రౌండ్ పూర్తయ్యే సరికి ఆలపాటికి 1,45,057 ఓట్లు వచ్చాయి. సమీప ప్రత్యర్థి లక్ష్మణరావు 62,737 ఓట్లు సాధించారు. ఆలపాటి రాజాకి 82,320 ఓట్ల మెజార్టీ దక్కింది. చెల్లుబాటు అయిన ఓట్లలో 60 శాతం పైగా ఓట్లను ఆలపాటి సాధించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ తరపున పోటీచేసిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. పోటాపోటీగా సాగిన ఎన్నికలో ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మీద ఆయన గెలుపొందారు. ఏయూలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చివరివరకు ఉత్కంఠగా సాగింది. ఈ ఎన్నికల్లో 10 మంది బరిలో ఉన్నా.. పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీనివాసులునాయుడు, పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి, ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ మధ్యే పోటీ నెలకొంది. నువ్వానేనా అన్నట్లు పోటీ సాగగా ఆఖరుకు రఘువర్మను ఎలిమినేట్ చేశారు. మొత్తం పోలైన ఓట్లు 20,791 అయితే చెల్లిన ఓట్లు 20,135. ఇందులో 10,068 ఓట్లతో మేజిక్ ఫిగర్ని అందుకోవాల్సి ఉండగా గాదెకు 12,035 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన గెలిచినట్లు ప్రకటించారు.

## ఎమ్మెల్సీ ఫలితాలపైనా మాట మారిస్తే ఎలా

### మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు



**విశాఖపట్టణం,(క్రైమ్ మిర్రర్):** ఏపీలో ఎమ్మెల్సీ ఫలితాల తర్వాత మాట మార్చడానికి కూటమి నేతలకు సిగ్గులేదా అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఓటమిని హుందాగా ఒప్పుకోండి. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం అంటూ ఘాటు విమర్శలు చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత టీడీపీ మంత్రులు, నేతల ప్రకటనలు చూసి ఆశ్చర్యం వేసింది. రఘువర్మ ఓటమి తరువాత మాకు సంబంధం లేదని అచ్చెన్నాయుడు చెబుతున్నారు. కూటమి నేతలకు మాట మార్చడానికి సిగ్గు లేదా?. ప్రభుత్వ పని తీరుకు ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం నిదర్శనం. విద్యాశాఖకు మంత్రిగా సీఎం కుమారుడు లోకేష్ ఉన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని మోసం చేశారు. ఏనాడు జీతాలు సరిగా ఇవ్వలేదు. ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఫలితాలు నిదర్శనం. రిగ్గింగ్‌కు పాల్పడి పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించారు. ఓటమిని హుందాగా ఒప్పుకోండి. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం. కూటమి తరపున మా అభ్యర్థి రఘు వర్మ అని అనేక సార్లు కూటమి నేతలు చెప్పారు. ఎన్నికల్లో ఎప్పుడూ శ్రీనివాసుల నాయుడు తమ అభ్యర్థి అని కూటమి నేతలు ప్రకటించలేదు. శ్రీనివాసుల నాయుడు కూడా కూటమి తనకు మద్దతు ప్రకటించలేదని స్పష్టం చేశారు. బాబాయి ఏమో.. శ్రీనివాసుల నాయుడు అంటున్నారు.. అబ్బాయి ఏమో.. రఘువర్మ అంటున్నారు. అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు చెప్పిన దాంట్లో ఎవరి మాట నిజం. ఎవరికో పుట్టిన బిడ్డకు మీరు పేరు పెట్టవద్దంటూఎద్దేవా చేశారు.కూటమి పాలనలో రిషికొండ బీచ్‌కు అన్యాయం జరిగింది. ప్రభుత్వ నిర్వాకం వల్ల బ్లూఫ్లాగ్‌ను బీచ్‌లో నుంచి తొలగించారు. ప్రభుత్వం చేతగాని చర్యలు వలన ఉత్తరాంధ్ర జిల్లాలు నష్టపోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ దూరంగా ఉంది అని చెప్పుకొచ్చారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖరం విజయం

**ఏలూరు,(క్రైమ్ మిర్రర్):** ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై పేరాబత్తుల గెలుపొందారు. ఇప్పటి వరకు జరిగిన ఏడు రౌండ్లలోనూ రాజశేఖరం ఆధిక్యంలో నిలిచారు. ఆయన మొత్తం లక్షా 12వేల 331 ఓట్లు సాధించారు. అలాగే పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు 41,268 ఓట్లు వచ్చాయి. ఈ క్రమంలో వీర రాఘవులుపై పేరాబత్తుల రాజశేఖరం 71,063 ఓట్ల ఆధిక్యతలో నిలిచారు. విజయానికి కావాల్సిన పోలైన ఓట్లలో 50 శాతం మొదటి ప్రాధాన్యత ఓట్లను కూటమి అభ్యర్థి సాధించారు. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో పేరాబత్తుల రాజశేఖరం విజయం ఖాయమైంది.

## బిసిల సంక్షేమంపై వైసిపి మొసలి కన్నీరు

### ఐదేళ్ల పాలనలో వారిని విస్మరించారు

### మండలిలో చర్చలో మంత్రులు లోకేశ్, సవితల ఆగ్రహం

ఏపీ శాసనమండలిలో ప్రశ్నోత్తరాలపై చర్చ వాడి వేడిగా జరిగింది. బీసీల సంక్షేమానికి నిధుల కేటాయింపుపై వైసీపీ సభ్యుల ఆరోపణలకు ధీటుగా మంత్రులు నారా లోకేష్, సవిత సమాధానం చెప్పారు. బీసీలకు గత వైసిపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యార్థి అమర్నాథ్ గౌడ్‌ను ఎలా హత్య చేశారో చర్చించేందుకు సిద్ధమా? అని లోకేశ్ సవాల్ విసిరారు. బీసీల సంక్షేమానికి నిధుల కేటాయింపుపై శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో లోకేశ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడిని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేయలేదా?చేశారా? అనేది వైకాపా సభ్యుడు త్రిమూర్తులు చెప్పాలి. వైకాపా హయాంలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు తగ్గించారో ఆ పార్టీ సభ్యులు చెప్పాలని లోకేశ్ డిమాండ్ చేశారు. మంత్రి సవిత మాట్లాడుతూ...నా బీసీలు అంటూ గొప్పలు చెప్పిన జగన్.. గత ఐదేళ్ల పాలనలో బీసీలకు ద్రోహం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 8 నెలల్లోనే రూ. 1,977 కోట్లు స్వయం ఉపాధి పథకాలకే కేటాయించాం. రూ.200 కోట్లతో 1.2 లక్షల మందికి ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నాం.

# టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ విజయోత్సవాలు

### మరో ఇద్దరి గెలుపుతో టిడిపికి తిరుగు లేదన్న లోకేశ్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కువగా రెడ్‌బుక్‌పైనే చర్చ సాగుతోంది.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అంటూ వైసీపీ విమర్శిస్తోంది.. అయితే, రెడ్‌బుక్‌పై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి నారా లోకేష్.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ విజయోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెడ్ బుక్ తన పని తాను చేసుకువెళ్తుందన్నారు.. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునే ప్రక్రియ స్టార్ అయ్యిందన్నారు.. అయితే, ఎవరినో వదిలేస్తాం అనే ఆలోచన మాత్రం వద్దు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు లోకేష్..ఇక, ఈవీఎం అయినా బ్యాలెట్ అయిన గెలుపు కూటమిదే అన్నారు. 9 నెలల్లో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది.. ఇప్పుడు 9 నెలల పాలనలో సీఎం చంద్రబాబు విజయం సాధించారు.. భారీ మెజారిటీతో గెలిస్తేనే గెలుపు అని నేను ఆనాడే చెప్పాను.. ఇంకో ఇద్దరు నాయకులు మండలికి వస్తున్నారు. కౌన్సిల్ లో ఉన్న మొత్తం 5 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు గాను అన్నింటినీ టీడీపీ కైవసం చేసుకుంది. భారీ మెజారిటీతో ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకి, గెలుపు కోసం కష్టపడిన ఎమ్మెల్యేలకు, కూటమి నేతలకు, నా ప్రాణ సమానమైన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పులివెందుల ఎమ్మెల్యే వన్ డే ఎమ్మెల్యే.. డిపాజిట్ రాదని కనీసం పోటీకి కూడా పెట్టలేదని ఎద్దేవా చేశారు.. జగన్ చేస్తున్న పనులకు, కొత్త పేరు పెట్టాం.. 'వన్ డే ఎమ్మెల్యే'.. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా కోసం, ఒక రోజు అసెంబ్లీకి వచ్చి హడావిడి చేసి బెంగళూరు పారిపోతాడు అంటూ సెటైర్లు వేశారు మంత్రి నారా లోకేష్.

# బలమైన భావోద్వేగాల

ఎల్లమ్మ?'బలగం'తో తెలంగాణ మూలాలను, సంస్కృతిని స్పృశించాడు దర్శకుడు వేణు యెల్దండి. కొందరు ఆ సినిమాను కల్ట్ క్లాసిక్ అంటే.. ఇంకొందరు అనుకోకుండా జరిగిన అద్భుతంగా అభివర్ణించారు. అంతటి విజయం తర్వాత దర్శకునిగా అతనిపై భారం మరింత పెరగడం కామన్. ఈ నేపథ్యంలో ఆయన 'ఎల్లమ్మ' కథ రాశాడు. దిల్‌రాజే ఈ సినిమాను కూడా నిర్మించేందుకు ముందుకొచ్చారు. నితిన్ హీరోగా ఖరారయ్యాడు. అసలు ఏంటి ఈ 'ఎల్లమ్మ'? అనే విషయానికొస్తే.. ఇదో గ్రామదేవత చుట్టూ తిరిగే కథ అని తెలుస్తున్నది. పైగా ఆ దేవతకూ ఇందులోని కథానాయిక పాత్రకూ బలమైన బంధం ఉంటుందట. పైగా కథానాయిక పాత్ర అత్యంత శక్తిమంతంగా ఉండటమే కాక, ఆ పాత్ర చుట్టూ బలమైన భావోద్వేగాలు కూడా అల్లుకొని ఉంటాయని సమాచారం. అందుకే ఆ పాత్ర కోసం సాయిపల్లవిని తీసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారట దర్శకనిర్మాతలు. త్వరలోనే 'ఎల్లమ్మ' కథను సాయిపల్లవి వినబోతున్నదని వినికిడి. తను ఓకే చెప్పిందంటే.. సినిమా సగం విజయం సాధించినట్టేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు మాటలు రాయనున్నారట.



# మీనాక్షి చౌదరి వార్తలపై స్పందించిన ఏపీ ప్రభుత్వం



టాలీవుడ్ బ్యూటీ మీనాక్షి చౌదరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శక్తీకరణ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై ఏపీ ప్రభుత్వంకి సంబంధించిన సోషల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ వింగ్ స్పందిస్తూ ఆ వార్తలు ఫేక్ అని తెలిపింది!గూ

ఆంధ్రప్రదేశ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా హీరోయిన్ మీనాక్షి చౌదరిని నియమించారని సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం పూర్తిగా ఫేక్. ప్రభుత్వం పేరుతో ఉద్దేశపూర్వకంగా ఇటువంటి తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై, ఫేక్ ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారమైన చర్యలు ఉంటాయి. అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకి చెందిన ఫ్యాక్ట్ చెక్ వింగ్ సోషల్ మీడియా వేదికగా రాసుకోచ్చింది.

# నేషనల్ క్రష్ లేడీ ఓరియెంటెడ్ మూవీ?

ప్రస్తుతం రష్మిక టైమ్ నడుస్తున్నది. ఇండియాలోనే ఇప్పుడామె టాప్ హీరోయిన్. అందులో ఏమాత్రం సందేహం లేదు. ఆమె నటించిన 'యానిమల్' వెయ్యికోట్లను కొల్లగొడితే.. 'పుష్ప2' ఏకంగా పద్దెనిమిది వందలకోట్ల మార్క్‌ని దాటేసింది. ఇక 'చావా' సినిమా అయితే.. ఇప్పటికే అయిదొందల కోట్ల మార్క్‌ని టచ్ చేసింది. మొత్తంగా ఆమె నటించిన మూడు సినిమాల కలెక్షన్లు కలిపితే మూడువేల కోట్ల పైమాటే. ఇప్పుడున్న ఏ హీరోయిన్‌కీ లేని రికార్డ్ ఇది. స్టార్ హీరోల సినిమాలక్కూడా ఇప్పుడామె అదనపు ఆకర్షణ. అభినయ పరంగా అయితే చెప్పాల్సిన పనేలేదు. అందుకే.. ఈ అందాలభామ డేట్ల కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు. ఇదిలావుంటే.. రష్మికతో ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమా నిర్మించేందుకు టాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర నిర్మాణ సంస్థ సన్నాహాలు చేస్తున్నదని టాక్. పాన్ ఇండియా స్థాయిలో ఆమెకున్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని 70 నుంచి వందకోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా నిర్మించనున్నారట. ప్రస్తుతం సల్మాన్‌తో 'సికిందర్'లో నటిస్తూ బిజీగా ఉన్నది రష్మిక. ఆ సినిమా తర్వాత రష్మిక నుంచి బల్క్ డేట్లు తీసుకునేందుకు సదరు నిర్మాతలు సిద్ధమవుతున్నారట. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.






# రీఎంట్రీకి సిద్ధమైన రంభ

ఒకప్పుడు అగ్ర కథానాయికల్లో ఒకరిగా రాణించింది రంభ. తొంభై దశకంలో యువతరంలో మంచి క్రేజ్ సంపాదించుకొని పలు విజయవంతమైన చిత్రాల్లో భాగమైంది. కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రంభ మాట్లాడుతూ 'సినీరంగంలోకి పునరాగమనానికి ఇదే సరైన సమయం అనుకుంటున్నా. నా వయసుకు తగినట్లు చాలెంజింగ్ రోల్స్ చేయడానికి సిద్ధంగా ఉన్నా. మంచి పాత్రల ద్వారా తిరిగి ప్రేక్షకుల అభిమానం సంపాదించుకోవాలనుకుంటున్నా' అని చెప్పింది.

# క్లాస్ డైరెక్టర్‌తో మాస్ మహారాజా?




రవితేజ ప్రస్తుతం 'మాస్ జాతర' చేస్తూ బిజీగా ఉన్నారు. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. మే 9న సినిమా విడుదలయ్యే అవకాశం ఉంది. మరి ఈ సినిమా తర్వాత రవితేజ చేసే సినిమా ఏది? అనే విషయంపై ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగి, చిత్రలహరి వంటి క్లాస్ చిత్రాలను తెరకెక్కించిన కిశోర్ తిరుమల కథను రవితేజ ఓకే చేశారని ఈ వార్త సారాంశం. బేసిగ్గా కిశోర్ క్లాస్ డైరెక్టర్. రవితేజ మాస్ హీరో. మరి వీరిద్దరి కలయికలో రానున్న సినిమా ఏ జోనర్లో ఉంటుంది? అనేది ఇక్కడ ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.